4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA HYDERABAD REGD. NO. H. 6[illegible]

ఆంధ్రజనత

హైద్రాబాద్, గురువారం 3-12-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 159

కొట్లాటలో నలుగురి మరణం

అకోలా, డిసెంబర్ 2

ఇచ్చటకు 30 మైళ్ళ దూరం లోని [illegible] గ్రామంలో రెండు వర్గాల ప్రజల మధ్య జరిగిన కొట్లాటలో నలుగురు మరణించారు. వివాదంలో ఉన్న ఒక భూమి విషయంలో ఈ కొట్లాట జరిగినట్లు తెలుస్తున్నది. ఆ పొలంలో ఉన్న ఒక వర్గం వారి పశువులను బలవంతంగా తోలివేయ డానికి మరోవర్గం వారు ప్రయత్నించినందువల్ల ఈ కొట్లాట జరిగింది. ఈ సందర్భంలో పోలీసులు 5 మందిని అరెస్టు చేశారు.

60 వేల మంది కార్మికుల సమ్మె నిశ్చయం

బొంబాయి, డిసెంబర్ 2

అధిక శ్రమ, అధిక శ్రమ కార్మికులు [illegible] విషయాలతో తమ కోర్కెలను జాతీయ నౌకా మండలి తిరస్కరించినందుకు నిరసనగా 10 వ తేదీ నుంచి సమ్మె చేయాలని 60 వేల మంది [illegible] కార్మికులు నిర్ణయించినట్లు, ఆ కార్మిక సంఘ ప్రతినిధి వెల్లడించారు.

సమ్మెను తొలగించ డానికి తాము చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, కార్మికుల కోర్కెలను తీర్చాలన్న ఉద్దేశం పోకల యజమానులకు లేదనీ ఆయన అన్నారు. ఈ విషయం ప్రభుత్వం తన పలుకుబడిని వినియోగించి, కార్మికుల కోర్కెలను యజమానులచే అంగీకరింపజేసి సమ్మెను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భారత, చైనా వివాదంపై నెహ్రూతో ఐసెన్‌హోవర్ చర్చలు

పత్రికా గోష్ఠిలో అమెరికా అధ్యక్షుని ప్రకటన

నేడే 11 దేశాల పర్యటన ప్రారంభం

వాషింగ్టన్, డిసెంబర్ 2

తమ ఢిల్లీ పర్యటన సమయంలో ఇండియా, చైనా నడుమ హద్దు వివాదంపై భారత ప్రధాని శ్రీ నెహ్రూతో చర్చలు జరుపుతానని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

అమెరికా శాంతి కాముకత్వాన్ని ప్రపంచానికి చాటటంకోసం తాను జరుపబోతున్న 11 దేశాల పర్యటన రేపు ప్రారంభ మవుతుందని ఆయన అన్నారు.

తమ పర్యటన గురించి చెబుతున్న సందర్భంలో ఐసెన్‌హోవర్ భారత, పాకిస్తాన్‌ల మధ్య సమస్యలను గురించి కూడా ప్రస్తావించారు.

ఈ రెండు దేశాల విషయ అమెరికా ఎంతో ఆసక్తి కలిగి ఉన్నదని ఆయన అన్నారు.

సమస్య [illegible] విషయంలో ప్రపంచ వ్యాప్త చర్చలు జరిపించడని ఆయన అన్నారు.

దేనివల్ల ఉభయ [illegible] మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమైనట్టయితే అంతకు "చాలా గొప్ప విషయమవుతుంది" అని ఆయన అన్నారు. ఎందుకంటే ఎవరి బలవంతం కారణంగానో రాజీ రాయబారాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతున్నాయి అని ఆయన అన్నారు.

బ్రిటన్, ఇటలీ ప్రధానుల చర్చలు

లండన్, డిసెంబర్ 1

ప్రపంచ సమస్యలపై బ్రిటిష్ ప్రధానితో చర్చలు జరపటానికి గాను ఇటలీ ప్రధాన మంత్రి శ్రీ జంతోనియోసిని నేడిక్కడకు వచ్చారు.

విక్టోరియా స్టేషన్‌లో శ్రీ సిసిక్ శ్రీ మాక్మిలన్ స్వాగతమిచ్చారు.

ఇటలీ ప్రధాని వెంట విదేశాంగ మంత్రి కూడా వచ్చారు.

పత్రికా గోష్ఠిలో అమెరికా అధ్యక్షుని ప్రకటన

నేడే 11 దేశాల పర్యటన ప్రారంభం

తమ పర్యటన గురించి చెబుతున్న సందర్భంలో ఐసెన్‌హోవర్ భారత, పాకిస్తాన్‌ల మధ్య సమస్యలను గురించి కూడా ప్రస్తావించారు.

ఈ రెండు దేశాల విషయ అమెరికా ఎంతో ఆసక్తి కలిగి ఉన్నదని ఆయన అన్నారు.

సమస్య [illegible] విషయంలో ప్రపంచ వ్యాప్త చర్చలు జరిపించడని ఆయన అన్నారు.

దేనివల్ల ఉభయ [illegible] మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమైనట్టయితే "చాలా గొప్ప విషయమవుతుంది" అని ఆయన అన్నారు. ఎందుకంటే ఎవరి బలవంతం కారణంగానో రాజీ రాయబారాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతున్నాయి అని ఆయన అన్నారు.

రష్యా, బ్రిటన్ దేశాల మధ్య సాంస్కృతిక ఒప్పందం

లండన్, డిసెంబర్ 1

వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి 1960వ సంవత్సరం మార్చి నెల వరకు అమలులో ఉండేటట్టు రష్యా, బ్రిటన్ దేశాల మధ్య సాంస్కృతిక, వైజ్ఞానిక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఒప్పందం ప్రకారం వి. వి. సి. ప్రసారాలను నిరోధించే కార్యక్రమాన్ని నిలిపివేయటానికి గల అవకాశాలను రష్యా పరిశీలిస్తుంది. వి.వి.సి. ప్రసారాలను నిరోధించటానికి గాను రష్యా అనుసరిస్తున్న మార్గాలను అధిగమించటానికి ఇంతవరకు ఉపయోగిస్తున్న విధానాలను విరమించే అవకాశాలు గూర్చి బ్రిటన్ పరిశీలిస్తుంది.

స్వతంత్ర పార్టీ మహిళా విభాగం

హైద్రాబాద్, డిసెంబర్ 2

స్వతంత్ర పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అయిన మహిళల సమావేశం ఒకటి నిన్న హిమాయత్ నగర్‌లోని "తెలుగు దేశం" కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో డిసెంబర్ 8 వ తేదీనాడు సాయంకాలం 3 గంటలకు ఆంధ్ర యువతీ మండలిలో మహిళల బహిరంగ సభ ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించ బడింది. ఈ సభలో శ్రీ సి. రాజగోపాలాచారి, ఆచార్య ఎన్. జి. రంగా ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.

స్వతంత్ర పార్టీ మహిళా విభాగాన్ని ఆర్గనైజ్ చేయటానికి, పై సభకు ఏర్పాట్లు చేయటానికి శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి గారి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయబడినది. ఈ కమిటీకి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎం. సావిత్రిదేవి, ప్రధాన కార్యదర్శి శ్రీమతి జి. అన్నపూర్ణాదేవి, సంయుక్త కార్యదర్శులు శ్రీమతులు వి. లక్ష్మీదేవి, ఆర్. మనోహరం. -మా. వి.

నేడే రాష్ట్రపతి 76 వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు రేపటితో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. రేపు ఆయన తమ 76 వ జన్మ దినోత్సవాన్ని జరుపుకొంటారు. ఈ సందర్భంలో ఆయనను అభినందిస్తూ అనేక సందేశాలు వచ్చినవి.

స్కూటర్ల ఉత్పత్తికి ప్రోత్సాహం

లోక్‌సభలో మనూభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

దేశంలో స్కూటర్ల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి గాను, ఆ పరిశ్రమకు విదేశీమారక ద్రవ్యాన్ని కేటాయించినట్లు పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో శ్రీ కృష్ణకాంత రామ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వెస్పా స్కూటర్ల ఉత్పత్తికి సంబంధించిన మరొక పథకం కూడా ఆమోదించబడిందని, వచ్చేసంవత్సరం ప్రథమ భాగంలో ఉత్పత్తి ప్రారంభంకావచ్చునీ ఆయన అన్నారు. ప్రస్తుతం స్కూటర్ల ధరపెరగడానికి ఉత్పత్తికి మించిన అవసరాలు ఉండడమే కారణమని ఆయన అన్నారు.

కేరళకు శాసనాలు చేసే అధికారం

రాష్ట్రపతికి కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

కేరళకు సంబంధించి శాసనాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతికి ఇస్తున్న కేరళ రాష్ట్ర శాసనసభ (అధికారాల దత్తత) బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించినది. ఈ బిల్లును ఆది నుంచి వ్యతిరేకించిన కమ్యూనిస్టు సభ్యులు నిరసనగా సభ నుంచి నిష్క్రమించారు.

ఈ బిల్లు ఆమోదించ బడటంతో కేరళ అసెంబ్లీ రద్దు కాకపోయినందు ఆమోదించిన శాసనాలను మార్చి వేసే అధికారం రాష్ట్రపతికిలభిస్తున్నది గనుక ఇది రాష్ట్రాల స్వతంత్రాధికారాలకు దెబ్బ అని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

దేశ వ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ ఈ వాదాన్ని ఖండించారు.

ఈ బిల్లు చాలా సహజమైనదనీ, రాష్ట్రపతి పరిపాలనా కాలంలో అవసరమైన శాసనాలను ఆమోదింప జేసే ఉద్దేశంతో మాత్రమే తీసుకొనిరాబడినదని అన్నారు.

చర్చ సందర్భంగా శ్రీ వి. పి. నయ్యర్, శ్రీ టి. సి. ఎన్. మీనన్ (కమ్యూనిస్టు సభ్యులు) ఈ బిల్లు అనవసరమని, రాజ్యాంగం చట్టంలోని 201వ ఆర్టికల్ ననుసరించి రాష్ట్రపతికి తమ ఆమోదం కోసం పంపబడిన బిల్లుపై చర్య తీసుకోడానికి మాత్రమే పరిమితమైన అధికారాలు ఇవ్వబడినాయని. ఇప్పుడు ఈ బిల్లును ఆమోదించటంలో శాసనసభ ఇదివరకే ఆమోదించిన బిల్లులలో ఆయన మార్పులు చేయటానికి అవకాశమేర్పడుతున్నదని ఆందోళన వ్యక్త పరచారు. భూ సంస్కరణల బిల్లులో మార్పులు చేస్తే కేరళ ప్రజలు సహించరని ఆయన అన్నారు.

బిల్లులో పేర్కొన్న సలహా కమిటీల నిర్మాణాన్ని కూడా వారు వ్యతిరేకించారు. శ్రీ బి. ఎన్. దాతార్ సమాధానమిస్తూ అవసరమైతే తన్న శాసనసభ ఆమోదించిన బిల్లులలో మార్పులు చేయబడవని అన్నారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. ఎన్. మీనన్ ప్రవేశపెట్టిన సవరణ త్రోసివేయబడింది.

సూర్యాపేట తాలూకా మార్పిడి

హైద్రాబాద్, డిసెంబర్ 2

సూర్యాపేట తాలూకాను నల్లగొండ జిల్లా ఖమ్మం రెవెన్యూ డివిజన్ నుంచి వేరు చేసి గత నవంబర్ 30 వ తేదీ నుంచి నల్లగొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చడానికి ప్రభుత్వం ఆదేశించింది.

పరీక్షా ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ బి. ఎ., బి. ఎస్ సి., బి. కాం, రెండేళ్ల డిగ్రీ కోర్సు, మూడేళ్ల డిగ్రీ కోర్సుల అనుబంధ పరీక్షా ఫలితాలు మూడవ పేజీలో ప్రచురించబడినవి.

ప్రత్యేక విదర్భ ప్రతిపాదన త్రోసివేత

బొంబాయి కమిటీ నిర్ణయం: నివేదిక

నేడే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

బొంబాయి విభజన సమస్యపై తొమ్మిది మంది సభ్యులు గల బొంబాయి కమిటీ నేడిక్కడ మూడు గంటలసేపు చర్చ జరిపి దీనిలోని ముఖ్య విషయాలపై తుది నిర్ణయాలు గైకొన్నది.

ఈ కమిటీ రేపు కూడా సమావేశమై తమ నివేదికను మరోసారి పరిశీలించిన తర్వాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సమర్పిస్తుంది. తర్వాత మధ్యాహ్నం వర్కింగ్ కమిటీ నివేదికపై పరిశీలన జరుపుతుంది.

నేటి సమావేశానంతరం విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ పంత్ ముఖ్య విషయాలపై నిర్ణయాలు గైకొనబడ్డాయని, రేపు ఒక తాత్కాలిక నివేదికనో లేక తుది నివేదికనో వర్కింగ్ కమిటీకి సమర్పించటం జరుగుతుందని అన్నారు.

బొంబాయి రాష్ట్ర విభజన బిల్లు పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రవేశ పెట్టబడుతుందా అని ప్రశ్నించగా అది సాధ్యమౌతుందని అనుకోనుని ఆయన సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ విషయంపై తుది నిర్ణయం గైకొంటుందని, ఆ నిర్ణయం పార్టీ స్థాయీ నిర్ణయం మాత్రమేనని, ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం గైకొంటుందో తమకు తెలియదని ఆయన అన్నారు.

ప్రత్యేక విదర్భ సమస్యపై కమిటీలో ఏకాభిప్రాయం కుదరలేదా అని ప్రశ్నించగా ఆ విషయంపై పరిశీలన జరుగుతున్నదని అన్నారు.

కమిటీ నిర్ణయాలను వెల్లడించటానికి ఆయన అంగీకరించలేదు. కాని లాలీ

సైనిక దళాలలో చేరటానికి భోపాల్ నవాబు సంసిద్ధత

భోపాల్, డిసెంబర్ 1

భారతదేశానికి చైనా కెడద ఉన్నంత కాలం, భారత దేశంపై దురాక్రమణ విధానాలను అనుసరిస్తున్నంత కాలం తాను వైమానిక దళంలో కాని, సైనిక దళంలో కాని చేరి సేవచేయగలనని భోపాల్ నవాబు తెలియ జేశారు.

ప్రధాని నెహ్రూకు వ్యక్తిగతంగా వ్రాసిన ఒక లేఖలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

"ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో మీకు అండగా ఉండని ముస్లిము ఎవరూ ఉండరు. అవసరమైతే ప్రాణ త్యాగాన్ని చేసైనా మాతృదేశ రక్షణకు ప్రతి మహమ్మదీయుడు పూనుకొనగలడు" అని ఆయన వ్రాశారు.

చైనా విషయంలో ప్రధాని చేసిన ప్రకటనపట్ల హర్షాన్ని వెల్లడిస్తూ వ్యక్తిగతంగా తాను ఎటువంటి సేవనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలియజేశారు.

భోపాల్ నవాబు వయస్సు 82సంవత్సరాలు.

పశ్చిమ ఆఫ్రికా దేశాల సమాఖ్య

సమితిలో ప్రతినిధి వర్గాల చర్చలు

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 2

పశ్చిమ ఆఫ్రికా రాజ్యాల సమాఖ్య ఏర్పాటు చేసే విషయమై, ఐక్యరాజ్య సమితిలోని ఆఫ్రికా ప్రతినిధులు చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

ఈ ఏకీకరణం, ఫెడరేషన్‌గానే రూపొందుతుందో, లేక కాన్ఫెడరేషన్‌గానే రూపొందుతుందో ఎవ్వరూ యిదమిద్ధంగా చెప్పలేకపోయినా, ఆఫ్రికా ప్రతినిధులంతా కూడా చిన్న చిన్న రాజ్యాలుగా వుండే కంటే, ఒక పెద్ద సమాఖ్యగా ఏర్పడటం మంచిదని అభిప్రాయ పడుతున్నారు.

ఘనా, గినీ రాజ్యాలు స్థూలంగా

(మిగతా 4వ పేజీలో)

ఖమ్మం జిల్లా పరిషత్తు ప్రారంభోత్సవం

ఖమ్మం, డిసెంబర్ 2

కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఖమ్మం జిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవం చేశారు.

పరిపాలన వికేంద్రీకరణ పథకం ప్రకారం ఏర్పడిన జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపే బాధ్యత అప్పగించ బడగలదని శ్రీ సంజీవయ్య పరిషత్తు ప్రారంభోత్సవ సందర్భంలో అన్నారు.

అధికారులు, అనధికారులు పరస్పర సహకారంతో పని చేయాలని ఆయన ఉద్బోధించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావు స్వాగతోపన్యాసం చదివారు.

గుంటూరు

గుంటూరు, డిసెంబర్ 2

గుంటూరు జిల్లా పరిషత్తుకు కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నిన్నటి దినం ప్రారంభోత్సవం చేసారు.

గోవా పట్ల ప్రభుత్వ విధానంలో మార్పు జరగదట

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

గోవా పట్ల భారతప్రభుత్వ విధానం ప్రస్తుతానికి మారదని నేడులోక్‌సభలో ప్రకటించారు.

గోవాకు సంబంధించి ఆర్థిక, తదితర నిర్బంధాలను విధిస్తున్న విధానంలో మార్పు వచ్చే సూచన ఉన్నదా అని శ్రీ నారాయణదాస్ అడిగిన ప్రశ్నకు సమాధానంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదిత్ అలీఖాన్ పై విషయాన్ని తెలిపారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో బస్సుల జాతీయకరణ

వచ్చే సంవత్సరాంతానికి పూర్తి చేయాలని రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం

హైద్రాబాద్, డిసెంబర్ 2

వచ్చే సంవత్సరాంతం లోగా పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని బస్సు మార్గాలనూ, గుంటూరు జిల్లాలోని కొన్ని బస్సు మార్గాలనూ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించిందని ఆ సంస్థ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించినంత వరకు ఈ జాతీయం చేసే పథకం [illegible] భాగాలుగా ఉన్నదనీ, ఒక్కొక్క మార్గంలో కొన్ని బస్సు రూట్లు ఉన్నాయనీ, వీలుకు ఒక్కొక్క భాగంలోని రూట్లు జాతీయం చెయ్యబడతాయనీ ఆయన అన్నారు.

పశ్చిమ గోదావరిలో ఈ పథకాన్ని అమలు చెయ్యడానికి సుమారు 250 కొత్త బస్సులు అమలు జరపబడతాయనీ, ఒక్కొక్కటి 50 వేలు ఖరీదు చేసే 300 బస్సులకు ఆర్డర్లు ఇవ్వబడ గలవనీ ఆయన అన్నారు

ఈ జాతీయం చేసే విధానం క్రమంగా ఇతర జిల్లాలకు కూడా విస్తరించబడుతుందని ఆయన అన్నారు.

ఎగువ సభకు విశ్వనాథ రాజీనామా

హైద్రాబాద్, డిసెంబర్ 2

ఎగువ సభలో నామినేట్ చేయబడిన సభ్యులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గత 27 వ తేదీ నుంచి తమ సభ్యత్వానికి రాజీనామాఇస్తున్నట్టు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఇటీవల కరీంనగర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించ బడినారని ఈ సందర్భంలో పాఠకులకు జ్ఞాపకం చేయవలసి ఉన్నది -మా. వి.

రాష్ట్ర రాజధానిలో టెలిఫోన్ సౌకర్యాల అభివృద్ధి

రోజుకు రూపాయలు ఖర్చయ్యే విస్తరణ కార్యక్రమం

[illegible] ప్రకటన

హైద్రాబాద్, [illegible] 2

రాష్ట్ర రాజధాని నగరంలోని ముఖ్య టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీల విస్తరణ కార్యక్రమం 1960-61 సంవత్సరంలో పూర్తికావటంతో మరో 4 వేల కొత్త కనెక్షన్‌లు ఇవ్వబడి, ఇదివరకే దరఖాస్తులు పెట్టుకొన్నవారికే కాక కొత్త దరఖాస్తుదారులకు కూడా టెలిఫోన్ సౌకర్యాలు అందజేయ బడతాయి.

తంతి తపాలా, శాఖ ప్రతినిధి ఒకరు మన విలేఖరితో ముచ్చటిస్తూ రాష్ట్ర రాజధానిలో టెలిఫోన్ సౌకర్యాల విస్తరణ కార్యక్రమంపై ఇంతవరకు సుమారు కోటి రూపాయలు వ్యయపరచ బడ్డాయని, వచ్చే 18 నెలలలో మరో కోటి రూపాయలు ఖర్చు చేయబడగలవని చెప్పారు.

ఈ విస్తరణ కార్యక్రమం పూర్తయిన తర్వాత మూడు ఎక్స్‌ఛేంజీలలో-గౌలిగూడ, సైఫాబాద్, సికింద్రాబాద్-నెంబర్లు కూడా అదనంగా టెలిఫోన్ నెంబర్లు కూడా మారబడతాయి. గౌలిగూడ ఎక్స్‌ఛేంజి క్రింద ఉన్న టెలిఫోన్ నెంబర్లు "4" అంకెతో ప్రారంభమౌతాయి. అలాగే సైఫాబాద్ ఎక్స్‌ఛేంజి క్రింద ఉన్న నెంబర్లు "9" అంకెతోను, సికింద్రాబాద్ ఎక్స్‌ఛేంజి క్రింద ఉన్న నెంబర్లు "7" అంకెతోను ప్రారంభమౌతాయి. ప్రస్తుతం టెలిఫోన్ నెంబర్లలో కొన్ని మూడంకెలవి, కొన్ని నాలుగు అంకెలవి, మరికొన్ని ఐదంకెలవి ఉన్నాయి. అలాగే నెంబర్లలో తొలి అంకెలు కూడా అనేకం ఉన్నాయి.

ప్రత్యేక సర్వీసు నెంబర్లు

రాజధానిలో మూడు ఎక్స్‌ఛేంజిలు ఉన్నప్పటికీ దరఖాస్తులు, ఫిర్యాదులకు సమాధానాలు సికింద్రాబాద్ ఎక్స్‌ఛేంజి నుంచి మాత్రమే ఇవ్వబడుతున్నాయి. ట్రంక్ ఎక్స్‌ఛేంజి కూడా సికింద్రాబాద్‌లోనే ఉన్నది. అందువల్ల అత్యవసర సర్వీసు నిర్వహణ కార్యక్రమాన్ని పోలీసు శాఖకు అప్పగించి వేయాలనే ప్రతిపాదన ఒకటి పరిశీలనలో ఉన్నది. ఈ ప్రత్యేక సర్వీసు నెంబర్లు వచ్చే జూలై నుంచి అమలు జరుపబడవచ్చు.

ట్రంక్ సమాచార సర్వీసు

అంతేకాక ఈ నెలలోనే తొలిసారిగా ట్రంక్ సమాచార సర్వీసు కూడా ప్రవేశ పెట్టబడినది. దీని నెం

(మిగతా 4 వ పేజీలో)

ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ ఓటమికి జె. వి. బాధ్యత

విచారణ జరిపితే తేలగలదని శ్రీ మాధవరెడ్డి ప్రకటన

హైద్రాబాద్, డిసెంబర్ 2

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి బాధ్యత ఉన్నదో లేదో విచారణ జరిపితే తేలగలదని శ్రీ సి. మాధవరెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ మాధవరెడ్డి తన అనుయాయులతోనూ సోషలిస్టు పార్టీ నుండి విడిపోయి కాంగ్రెస్‌లో చేరిన విషయం పాఠకులకు తెలిసినదే.

మాజీ సోషలిస్టులు కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో కలతలు ప్రారంభమైనవని ఒక అభాండం వేసినందుకు శ్రీ మాధవరెడ్డి మంత్రిగారిని తీవ్రంగా విమర్శించారు. మంత్రిగారు అనుయాయులే పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ మాధవరెడ్డి తన ప్రకటనలో ఇలా అన్నారు:

"ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు ఎన్నికలలో తన అనుయాయుల క్రమశిక్షణారాహిత్య చర్యలను గూర్చి పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చేసిన పత్రికా ప్రకటనలో మాజీ సోషలిస్టులపై కొన్ని అభాండాలు వేసారు.

"మాజీ సోషలిస్టులనుగూర్చి శ్రీ నరసింగరావు చేసిన ప్రకటనపట్ల తీవ్ర నిరసన తెలియ జేస్తున్నాను. కాంగ్రెస్‌లో కొత్తగా చేరిన వారిని ఆయన అనవసరంగా రంగంలోనికి తీసుకు వచ్చారు.

"కాంగ్రెస్ రాజకీయాలలో అనవసరమైన ఉద్రేకాలకు మేము బాధ్యులము కాము. [illegible] ఏమిటంటే కాంగ్రెస్‌లో సోషలిస్టులు ప్రవేశించటం ఆయనకు కంటకంగా ఉన్నది. కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేయటానికి నాను పార్టీలో కొత్తవారిని చేర్చుకోవాలని అధిష్ఠానవర్గం తీవ్రంగా ప్రయత్నిస్తున్న సమయంలో శ్రీ జె.వి. ఇలా స్నేహ విరుద్ధభావంతో ప్రవర్తించటం దురదృష్టకరం.

"కాంగ్రెస్ వారుదు దురభిప్రాయ పడేటట్టు మాజీ సోషలిస్టులు చేసినదేమీ లేదు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎట్టి పదవులను ఆశించక పోవటమేగాక, అందుకు పోటీ కూడా చేయ లేదు. మిగతా కాంగ్రెస్ వారులతో పూర్తిగా కలసి మెలసి ఉంటూ, పార్టీని పటిష్ఠం చేయటానికి హృదయపూర్వకంగా కృషి చేస్తున్నారు.

"ఆదిలాబాద్‌లో రెండు వర్గాలమధ్య సామరస్యపూర్వకంగా పరిపాలనను నడపటానికి ప్రయత్నించినందుకు శ్రీ శ్రీ జె వి చేసిన ప్రకటన వాస్తవ పరిస్థితుల ఆధారంగా చేసినది కాదు. బలహీన పోలీసు నాయకత్వం కారణంగా ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు ఎన్నికల వ్యవహారంలో మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అనుయాయులు అవలంబించిన మార్గాలు ఎంత మాత్రం క్షమార్హమైనవి కావు. బాధ్యత మరొకరి మీదకు నెట్టివేయటానికి వీలులేదు. జిల్లా పరిషత్తు ఎన్నికల వ్యవహారంలో మంత్రి గారికి ప్రమేయం ఉన్నదీ లేనిదీ విచారణ జరిగి నప్పుడే బయటపడుతుంది."

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిసెంబర్ 2

నిన్నటి ముగింపు ధర	33.08
నేటి ప్రారంభ ధర	33.05

వచ్చే జూన్‌లో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం

హైద్రాబాద్, డిసెంబర్ 2

సుమారు 25 కోట్ల రూపాయల ఖర్చుతో కొత్తగూడెంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటైన ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం వచ్చే సంవత్సరం జూన్ నెలలో ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

దీనికి సంబంధించిన ప్రాథమిక కార్యక్రమం ప్రస్తుతం తయారు చేయబడుతున్నాయనీ, వచ్చే ఫిబ్రవరి మధ్యలో వివిధ పూర్తి కాగలవని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

ఈ ఫ్యాక్టరీలో స్థాపించబోయే యంత్రాల బిగింపు కార్యక్రమం జూన్ నెలలో ప్రారంభించ బడగలదని అన్నారు.

యంత్రాలకు టెండర్లు పిలవాలని చెయ్యబడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

సరికొత్త డిజైన్లలో చీరలు, బ్లౌజు పీసులు, చోలిఖన్లు ముదలైనవి ఇప్పుడే వచ్చినవి.

ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్

నాంపల్లి స్టేషన్ ఎదుట, హైదరాబాద్, ఫోన్: 34180

చీరలు రు. 3-25 నుంచి రు. 325-00 వరకు

[Jamshed]

వికారినామ సంవత్సరం
గురువారం, డిసెంబర్ 3, 1959
మార్గశిర శుద్ధ తదియ
తదియ ఉ॥ 7-46, చ. తె॥ 5-36
వూ. పా. మ. 2-35
వ్జం రా॥ 10-12 ము॥ 11-48 కు.

ఆంధ్రజనత
టెలిఫోన్ నెంబరు : 4960
గురువారం, డిసెంబర్ 3, 1959

కేంద్ర ఉద్యోగుల వేతనాలు

పేకమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం స్వల్ప మార్పులతో ఆమోదించటం హర్షదాయకం.

పేకమిషన్ సిఫార్సులు అతిబ్రహ్మాండంగా ఉంటాయని కేంద్ర ఉద్యోగులు ఆశించి ఉండరనే మా విశ్వాసం. అందుచేత వారికి అంతగా ఆశాభంగం ఉండదు.

కమిషన్ వారు ఉన్నంతలో చేయ గలిగినంత సహాయం చేశారనటంలో సందేహం లేదు. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం వారు అనేక ముఖ్యాంశాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగుల జీత భత్యాల సమస్యను పరిశీలించ వలసి వచ్చింది. వీటిలో ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి, నేటి ఆర్థిక పరిస్థితులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలలో గల తారతమ్యాలు ముఖ్యమైనవి. ఈ మూడు అంశాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వోద్యోగుల జీత భత్యాల సమస్యను పరిశీలించటంలో కమిషన్ వారు మొత్తం మీద కేంద్ర ఉద్యోగుల పట్ల ఉదార బుద్ధి ప్రదర్శించారని చెప్పక తప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలలో తారతమ్యాలు ఉన్నంత మాత్రాన కేంద్ర ఉద్యోగులు న్యాయంగా పొందవలసిన ఆర్థిక సహాయానికి భంగం వాటిల్ల రాదని కమిషన్ వారు స్పష్టంగా పేర్కొన్నారు. వారి సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిన ఫలితంగా ఈ తారతమ్యాలు ఎక్కువైన మాట నిజమే. అయితే, ఈ వ్యత్యాసాన్ని తగ్గించటానికి ఉత్తమ పద్ధతి రాష్ట్ర ఉద్యోగుల జీత భత్యాలను పెంచటమే. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొనగలవని ఆశిస్తున్నాం.

ఆర్థికాభివృద్ధిని సాధించటానికి ప్రస్తుతం వస్తు వినియోగాన్ని అదుపులో పెట్టడం అవసరమన్న వాదాన్ని కమిషన్ వారు అంగీకరించినప్పటికీ, ఈ కారణంగా ఉద్యోగుల జీవన ప్రమాణాలను తగ్గించ రాదని వారు నిర్ణయించారు. ఉద్యోగుల కనీస వేతనాన్ని 80 రూపాయల వరకు పెంచారు. తాత్కాలిక సహాయంగా ఇచ్చిన 5 రూపాయలు గాక ఉద్యోగులకు ఇప్పుడు మరో 5 రూపాయలు లభిస్తాయి. జీవనవ్యయం కరువు భత్యం కలిపివేయ మన్నారు. 150 రూపాయల లోపు జీతగాళ్ళకు 10 రూపాయల కరువు భత్యం, 300 రూపాయల లోపు జీతగాళ్ళకు 20 రూపాయల కరువు భత్యం ఇవ్వాలన్నారు. జీవన వ్యయ సూచి పెరిగితే, మళ్ళీ పునఃపరిశీలన చేసి తగు సలహాలు చేయాలన్నారు. హైదరాబాదు ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న వేతనాలకు తగ్గించ రాదన్నారు. ఇంటి అద్దె, నగర భత్యం మున్నగు విషయాలలో కమిషన్ చేసిన సిఫార్సులను కూడా ప్రభుత్వం ఆమోదించినది. వీటి ఫలితంగా ప్రభుత్వం ఏటేటా ముప్పై నాలుగు కోట్ల రూపాయల మేరకు అదనంగా ఖర్చు చేయవలసి ఉంటుందని ఆర్థిక మంత్రి అంచనా వేశారు. ఈ న్యాయ భారాన్ని తట్టుకొనటానికి, ద్రవ్యోల్బణ ప్రమాదం ఏర్పడకుండా ఉండటానికి కాపుదల చర్యలుగా కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. వీటిని కూడా ప్రభుత్వం ఆమోదించింది. ఎంత లేదన్నా, పెచ్చు జీతాల కంటె జీవన వ్యయం పెరగకుండా చూడటం ఎక్కువ ముఖ్యం.

ఇక పోతే, రిటైర్‌మెంటు వయస్సును యథాతథంగా ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించటం సమంజసమే. మన దేశంలో పండుగ సెలవులను, మామూలు సెలవులను తగ్గించాలన్న సిఫార్సు కూడా సబబుగానే ఉన్నది. జీతభత్యాలు, ఉద్యోగ పరిస్థితులు మున్నగు వాటి విషయంలో ఇప్పుడు పొందనున్న సౌకర్యాల దృష్ట్యా, ఉద్యోగులు కష్టపడి పని చెయ్యటానికి సంతోషంగా ముందుకు వస్తారని ఆశించ వచ్చు.

అమెరికా అధ్యక్షుని విదేశాల యాత్ర

సెనేట్ నాయకుల హర్షం

వాషింగ్టన్, నవంబర్ 30

డిసెంబర్‌లో విదేశాలను సందర్శించడానికి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తలపెట్టిన కార్యక్రమాన్ని సెనేట్ లోని అన్ని పక్షాల నాయకులు సమర్థించారు.

సెనేట్ విదేశ వ్యవహార సంఘాధ్యక్షుడు ఫుల్‌బ్రైట్ మాట్లాడుతూ ఈ యాత్రను తాము సంపూర్ణంగా ఆమోదించామనీ, ఈ యాత్ర విజయవంతం కావాలని తాము కోరుతున్నామనీ అన్నారు.

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సెనేట్‌లో ప్రముఖ నాయకులకు నేడు విందు చేశారు. రిపబ్లికన్ పార్టీ నాయకుడు ఎవరెట్ డర్కిన్‌సన్ మాట్లాడుతూ అధ్యక్షుని పర్యటన కార్యక్రమంపై స్థూలంగా చర్చలు జరిగాయని అన్నారు.

సెనేట్‌లో డెమాక్రటిక్ నాయకుడు లిండన్ మాట్లాడుతూ తన యాత్రలో ప్రధానమైన సమాలోచనలను జరపనని అధ్యక్షుడు హామీ ఇచ్చారని అన్నారు.

ప్రతినిధుల సభలోని ప్రముఖ వక్త శామ్ రేబర్న్ మాట్లాడుతూ ఈ యాత్రాభిప్రాయం చాలా మంచిదైనప్పటికీ క్రమతో కూడినదని ప్రతి వారూ అధ్యక్షునికి చెప్పినట్లు వెల్లడించారు.

పింప్రీ ఫ్యాక్టరీలో మేలిరకం పెన్సిలిన్ ఉత్పత్తి

లోక్‌సభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 30

ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించబడుతున్న పింప్రీ పెన్సిలిన్ ఫ్యాక్టరీలో మేలిరకం పెన్సిలిన్ ఉత్పత్తి జరగేటట్లు అన్ని చర్యలు గైకొనగలమని కేంద్ర ఆరోగ్య మంత్రి డి.పి. కర్మార్కర్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

పింప్రీలో ఉత్పత్తి అవుతున్న పెన్సిలిన్‌ను పరిశీలించటానికి నిపుణుల సంఘాన్ని నియమించాలన్న సూచనను ఆయన తిరస్కరించారు.

బరోడా, నవంబర్ 30

భారత దేశంపై చైనా దురాక్రమణ చర్యను, భారత కమ్యూనిస్టు పార్టీ వైఖరిని నిరసనగా బరోడా జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ వారు సైకిళ్ళ ఊరేగింపు జరిపారు. ఉత్సవ అనంతరం జరిగిన బహిరంగ సభలో శాంతి కుమార్ మేహతా ప్రభృతులు ప్రసంగించారు.

అంటార్కిటిక్ ప్రాంతంలో పరిశోధనలు

రష్యాతో సహా 12 రాజ్యాల మధ్య ఒడంబడిక

వాషింగ్టన్, డిసెంబర్ 1

సుమారు 5 లక్షల మైళ్ళ విస్తీర్ణం గల అంటార్కిటిక్ ప్రాంతంలో శాశ్వతంగా శాస్త్రీయ పరిశోధనలను కొనసాగించడానికి వీలు కలుగజేసే ఒక ఒడంబడికపై రష్యాతో సహా 12 రాజ్యాలు నేడు సంతకాలు చేశాయి.

7 వారాల పాటు జరిగిన చర్చల పర్యవసానంగా ఈ ఒడంబడిక తయారైనది. అంటార్కిటిక్ ప్రాంతం కేవలం శాంతియుత పరిశోధనలకై వినియోగించ బడడానికి ఈ ఒడంబడికవల్ల సావకాశం కలుగుతుంది. ఈ ఒడంబడికను ఆయా రాజ్యాలు ధృవీకరించడానికి మరో సంవత్సరం పట్టవచ్చును. ఈ ఒడంబడిక వల్ల వివిధ రాష్ట్రాల మధ్య శాస్త్రీయ విషయాలలో సహకారం, యితర న్యాయ విషయక సమస్యలు, ఆ ప్రాంతంలో వచ్చే తగాదాల పరిష్కార మార్గాలు మొదలైనవి ఈ ఒడంబడికలో పేర్కొన బడ్డాయి. అంతర్జాతీయ ఉద్దేశాలను ఈ ప్రాంతం గురికారాదనీ, ప్రపంచ శాంతికి తోడ్పడే శాంతియుత పరిశోధనలకు ఈ ప్రాంతాన్ని వినియోగించాలనీ ఈ ఒడంబడిక ఉపోద్ఘాతంలో పేర్కొన బడింది.

కేరళలో ప్రజాస్వామ్య పక్షాల విజయానికి ప్రజా సహకారం

విద్యార్థుల విజ్ఞప్తి

ట్రిచూర్, డిసెంబర్ 1

కేరళలో రానున్న ఎన్నికలలో ప్రజాస్వామ్య పక్షాల విజయానికి కృషి చేయవలసిందని కేరళ విద్యార్థి సంఘం తలిదండ్రులకు విజ్ఞప్తి చేసింది.

నేడు జరిగిన ఈ సంఘ సమావేశానికి కేరళ విద్యార్థి సంఘం నాయకులూ, జిల్లా విద్యార్థి సంఘాల అధ్యక్ష, కార్యదర్శులూ వచ్చారు. కమ్యూనిస్టు పాలనలో విద్యార్థులు అమానుషంగా చూడబడ్డారనీ, కమ్యూనిస్టులకే తిరిగి పాలనాధికారాన్ని ఇస్తే అది ఘోరాపరాధం కాగలదనీ ఈ సమావేశం తీర్మానించింది.

కేరళంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి కూడా కమ్యూనిస్టుల ఓటమి అవసరమని తీర్మానించబడింది. ఎన్నికల నిధికి గాను 25 వేల రూపాయలను సేకరించి ప్రజాస్వామ్య పక్షాలకు అందజెయ్యాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

పచ్చ అణాలు, పచ్చ అర్ధణాలు

హైదరాబాద్, డిసెంబర్ 2

పచ్చే జనవరి 1వ తేదీ నుంచి పచ్చని రాతివెండి-ఇత్తడి అణాలు, అర్ధణాలు చెల్లవు. అలా చెల్లనేరవన్న నిర్ణయం మూడు నెల్ల క్రితమే ప్రజలకు తెలుపబడినప్పటికీ ఆనాణెములను ప్రజలు ఇచ్చివెయ్యడం చాలా నెమ్మదిగా జరుగుతూ వుంది. దీనినిబట్టి ఆనాణెములు ఇంకా చెల్లుతాయనే నమ్మకం ప్రజలకున్నట్లున్నది. కాని అవి అలా చెల్లనేరవు ప్రజలు వాటిని త్వరగా ఇచ్చివెయ్యాలి. లేకపోతే చివరి రోజులలో జనం గుంపులుగా గుమికూడి తొక్కిడి వుండవచ్చు కనుక ప్రజలు ముందుగానే ఆ నాణెములను ఇచ్చివెయ్యడం మంచిది.

అందుచేత ఆ నాణెములు ఎవరిచేతికి వస్తాయో వారు వాటిని మరొకరికి ఇవ్వకుండా, ఇండియా రిజర్వుబ్యాంకు కార్యాలయాలలోగాని, ఆ బ్యాంకు ఏజెంట్లకుగాని, ప్రభుత్వ ట్రెజరీలలో గాని ఇచ్చివేసినట్లయితే యీ నాణెముల ఉపసంహరణ చాలా సులభం కాగలదు. అలాటి నాణెములను ప్రజలు తాము డబ్బు చెల్లించవలసిన రైల్వే కార్యాలయాలలోనూ, పోస్టాఫీసులలో కూడా ఇవ్వవచ్చు.

పై రెండు నాణెములు నూత్న సంవత్సరారంభంనుంచి చెల్లకపోయినప్పటికీ వాటిని ఇండియా రిజర్వు బ్యాంకు కార్యాలయాలన్నిటిలోనూ, ప్రభుత్వ లావాదేవీలు జరిపే ఇండియా రిజర్వు బ్యాంక్ ఏజెన్సీ లన్నిటిలోను, ప్రభుత్వ ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను 1960 జూన్ 30 వ తేదీ వరకు తీసుకోవడమవుతుంది. అంతేగాక ప్రజలు ఆ నాణెములను తాము డబ్బు చెల్లించవలసిన రైల్వే కార్యాలయాలలోను, పోస్టాఫీసులలోనూ కూడా ఇవ్వవచ్చు. అలా ఆ కార్యాలయాల వారు వాటిని తీసుకొంటారు. అంతేగాక తరువాతకూడా తిరిగి మళ్ళీ నోటీసు ఇచ్చే వరకూ ఆ నాణెములను ఇండియా రిజర్వుబ్యాంకు ఇష్యూ డిపార్టుమెంట్ కార్యాలయాల వారు తీసుకుంటూనే ఉండ గలరు.

అయితే ఈ నాణెములలో చాలా భాగం ఈ క్యాలెండర్ సంవత్సరం ఆఖరు కాక పూర్వమే చేలామణిలో నుంచి తీసివేసినట్లయితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

అంతర్జాతీయ పరిశోధనలకు ఈ ప్రాంతాన్ని వినియోగించాలి

ఈ ఒడంబడిక ఉపోద్ఘాతంలో పేర్కొన బడింది.

దక్షిణాఫ్రికాకు బ్రిటిష్ ప్రధాని సలహా

కామన్స్‌సభలో సూచన

లండన్, డిసెంబర్ 1

దక్షిణాఫ్రికా పర్యటన సందర్భంలో ఆదేశపు జాతి విచక్షణ విధానాలను మార్చుకోమని సలహా ఇస్తారా అని బ్రిటిష్ పార్లమెంటులో కార్మిక పక్ష నేత సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని మాక్మిలన్ సమాధానం చెప్పలేదు. కార్మిక పక్ష సభ్యుడు స్టోన్ హౌస్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు ఆదేశపు జాతివిచక్షణ విధానాలకు ఆమోదాన్ని తెలపనని ప్రధాని మాక్మిలన్ హామీ ఇవ్వాలని కోరారు.

జేమ్సుకాలగన్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా పర్యటనకు ప్రధాని మాక్మిలన్ పూనుకొనడమే ఆదేశపు పక్షం అవలంబించినట్లు కాగలదని అన్నారు. దక్షిణాఫ్రికా ప్రధానిని జాతివిచక్షణ విధానాలను మార్చుకొనమని సలహా ఇవ్వడం ద్వారా ఈ పర్యటనపట్ల దురభిప్రాయాన్ని తొలగించమని ఆయన ప్రధానిని కోరారు.

కేరళలో ప్రజాస్వామ్య పక్షాల విజయానికి ప్రజా సహకారం

విద్యార్థుల విజ్ఞప్తి

ట్రిచూర్, డిసెంబర్ 1

కేరళలో రానున్న ఎన్నికలలో ప్రజాస్వామ్య పక్షాల విజయానికి కృషి చేయవలసిందని కేరళ విద్యార్థి సంఘం తలిదండ్రులకు విజ్ఞప్తి చేసింది.

నేడు జరిగిన ఈ సంఘ సమావేశానికి కేరళ విద్యార్థి సంఘం నాయకులూ, జిల్లా విద్యార్థి సంఘాల అధ్యక్ష, కార్యదర్శులూ వచ్చారు. కమ్యూనిస్టు పాలనలో విద్యార్థులు అమానుషంగా చూడబడ్డారనీ, కమ్యూనిస్టులకే తిరిగి పాలనాధికారాన్ని ఇస్తే అది ఘోరాపరాధం కాగలదనీ ఈ సమావేశం తీర్మానించింది.

కేరళంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి కూడా కమ్యూనిస్టుల ఓటమి అవసరమని తీర్మానించబడింది. ఎన్నికల నిధికి గాను 25 వేల రూపాయలను సేకరించి ప్రజాస్వామ్య పక్షాలకు అందజెయ్యాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

రాష్ట్రంలో మునిసిపల్ ఉద్యోగుల సమ్మె నిర్ణయం

విజయవాడ, డిసెంబర్ 1

ఆంధ్రప్రదేశ్‌లోనిపురపాలక సంఘాలలోనూ, స్థానిక సంస్థలలోనూ పనిచేసే ఉద్యోగుల సంఘం డిసెంబర్ 15వ తేదీన సమ్మె జరపగలమని నోటీసు ఇచ్చింది

ఈ ఉద్యోగుల వేతనాలను గురించి పరిశీలించి, సిఫార్సులను చేయడానికి నియమింపబడిన సంఘంచేసిన సిఫార్సులను వెంటనే అమలు జరుపవలసిందిగా కోరడానికి ఈ సమ్మె ఉద్దేశించబడినట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సీతారామయ్య నేడు పత్రికలకు చేసిన ప్రకటనలో వివరించారు.

1959లో ఉప సంహరించబడిన ఇంటి అద్దెను పునరుద్ధరించాలనీ, వారాంతంలో పూర్తి సెలవు ఇవ్వాలనీ కూడా ఈ సంఘం కోరుతున్నది.

ఆంధ్ర ప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఉద్యోగులు 15 వేల మంది ఉన్నారనీ, ఈ సమ్మె నోటీసులను రాష్ట్ర స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, మున్సిపల్ కమిషనర్లకు, ప్రజారోగ్య శాఖ డైరెక్టర్‌కు, ఆంధ్ర ప్రాంతంలోని పంచాయతీ అధికారులకు పంపబడినట్లు తెలుస్తున్నదని అన్నారు. ముఖ్య మంత్రికి, ఈ ఉద్యోగులకు సంబంధించిన ఇతర మంత్రులకు కూడా ఈ నోటీసులు అందచేయబడినట్లు శ్రీ సీతారామయ్య వివరించారు.

న్యాయమూర్తి అన్సారీకి వీడ్కోలు

హైదరాబాద్, నవంబర్ 30

కేరళ హైకోర్టు జడ్జిగా బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి అన్సారీకి నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వీడ్కోలు ఇచ్చింది. ఈ వీడ్కోలు సమావేశానికి హైకోర్టు జడ్జిలంతా విచ్చేశారు.

అడ్వొకేట్ జనరల్ నరసరాజుగారు శ్రీ అన్సారీ గుణగణాలను కొనియాడుతూ త్వరలోనే కేరళ ప్రధాన న్యాయమూర్తి కానున్నారనే శుభవార్త ఒక్కటే ఇక్కడి వారిని సంతోషంలో ఉంచ గల్గుతున్నదన్నారు.

శ్రీ అన్సారీ అలహాబాద్‌లో సర్ తేజ్ బహదూర్ సప్రూ అనుయాయుడుగా పదునంవత్సరాలు పనిచేసి, 1935 లో హైద్రాబాద్‌కు వచ్చి స్వంత ప్రాక్టీసు ప్రారంభించారు. 1946లో హైద్రాబాద్‌లో హైకోర్టు న్యాయమూర్తియైనాడు. పిమ్మట ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరి తండ్రి నవాబ్ అస్గర్ యార్ జంగ్ బహదూర్ హైద్రాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పేరు, ప్రశస్తులు పొందారు.

తృతీయ ప్రణాళికలో హరిజన, గిరిజన సంక్షేమ పథకాలు

న్యూఢిల్లీ, నవంబర్ 29

తృతీయ ప్రణాళికలో హరిజన, గిరిజన పథకాలను గూర్చి వచ్చే డిసెంబర్ నెల 5,6 వ తేదీలలో ఇక్కడ సమావేశం కానున్న కేంద్ర సలహా సంఘాలు చర్చలు జరుపుతాయి.

కేంద్ర హోం మంత్రి పండిత్ గోవిందవల్లభ పంత్ అధ్యక్షత వహిస్తారు.

ప్రజా సేవలో వ్యక్తి వైషమ్యాలు తగవు

మంత్రి మెహిదీ నవాజ్ జంగ్ ఉద్బోధ: మెదక్ జిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవం

సంగారెడ్డి, డిసెంబర్ 2

మెదక్ జిల్లా పరిషత్తుకు సహకార మంత్రి శ్రీ మెహిదీనవాజ్‌జంగ్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల సిబ్బందితో అధికార వికేంద్రీకరణంలో ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసిందంటూ, పరిషత్తు బాధ్యతలను ప్రజానుకూలంగా నిర్వర్తించి, ప్రజా విశ్వాసాన్ని చూరగొనాలని మంత్రిగారు ఉద్బోధించారు. ప్రజాక్షేమం దృష్ట్యా స్వల్పమైన వ్యక్తిగత విభేదాలను విస్మరించి, అందరూ కలసికట్టుగా పని చేయాలనీ, ప్రజాసేవలో వ్యక్తి వైషమ్యాలకు తావుండరాదనీ పరిషత్తు సభ్యులను ప్రబోధించారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డిగారు ఆదిలో మంత్రికి స్వాగతం చెప్పారు.

జిల్లా కలక్టరు కపూర్ చట్టంలోని వివిధ హంశాలను వివరిస్తూ ఉపన్యసించారు.

తర్వాత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. వి. రాజేశ్వరరావు, ఇంకా జంగారెడ్డి, అప్పారావు సేట్కార్, గురిపారెడ్డి, కృష్ణమాచారి, పి. రామచంద్రారెడ్డి గారలు కూడా సభలో ప్రసంగించారు. పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ వి. రామిరెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

సభకు ముందు పరిషత్తు సభ్యులందరినీ మంత్రిగారికి అధ్యక్షులు పరిచయం చేశారు.

కలెక్టరాఫీసులో కొత్తగా ఏర్పాటైన జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని మంత్రిగారు సందర్శించారు.

తర్వాత సెంట్రల్ బ్యాంక్ సందర్శించి, ఆ బ్యాంకు నిర్వహణపట్ల సంతృప్తి వెలిబుచ్చారు.

భిన్న వైద్య విధానాల సహ జీవనం

హోం మంత్రి ప్రబోధం

వరంగల్, డిసెంబర్ 2

గత శనివారం ఫతిమా హైస్కూల్ క్రీడోత్సవాలకు పోలీసుమంత్రి శ్రీ ముదుముల నరసింగరావు అధ్యక్షత వహించారు. అక్కడ నుంచి పారిశ్రామిక, వ్యవసాయ వస్తు ప్రదర్శనాన్ని తిలకించి, అనంత లక్ష్మి ఆయుర్వేద కళాశాలలో జరిగిన ధన్వంతరి జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భములో జరిగినసభలో ధన్వంతరిజయంతి, ఆయుర్వేద ప్రాశస్త్యాలను గురించి డాక్టర్ మల్లికార్జునరావు, భారతీయ స్వామి, హయగ్రీవాచారి, చిన వీరభద్రయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ యమ్. యస్. రాజలింగం అనంత లక్ష్మి ఆయుర్వేద కళాశాల కార్యకలాపాలు వివరించారు.

ఆయుర్వేద, అల్లోపతి, హోమియో వైద్య విధానాలు, భిన్నమతాలవలే వేర్వేరు వైద్యవిధానాలనీ, ఒక్కొక్కదానిలో ఒక్కొక్కరికి విశ్వాసం వుండవచ్చుననీ అంటూ, అన్ని వైద్య విధానాల మధ్య సహజీవనం అవసరమని అన్నారు.

ఆదిలాబాద్ రైతుల కోర్కెలు

ఆదిలాబాద్, నవంబర్ 30

ఆదిలాబాద్, ఆర్మూర్, ఉట్నూరు తాలూకాలకు చెందిన మూడు వేల మంది ప్రజలు కలెక్టర్ ఆఫీసు ఎదుట గత 25 వ తేదీ ప్రదర్శనం జరిపారు. సాగు చేసుకుంటున్న గవర్నమెంటు బంజరు భూములకు పట్టాలు యిప్పించాలనీ, పంటలు నష్టపడిపోయిన ప్రాంతాలలో కరువు నివారణ పనులు ప్రారంభించాలనీ, భూస్వాముల అదుపు భూములు పంచిపెట్టాలనీ కోరుతూ ప్రదర్శకులు కలెక్టరుకు మెమొరాండం సమర్పించారు.

నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

నల్గొండ, డిసెంబర్ 1

నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా శ్రీ జి.యస్. రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. వి. సీతారామారావుగా రలు ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టరు శ్రీ శ్రవణ కుమార్ ఈ ఎన్నిక సమావేశానికి అధ్యక్షత వహించారు అధ్యక్ష, ఉపాధ్యక్షులు లిరువురు కాంగ్రెస్ అభ్యర్థులే.

పరిపాలనలో ప్రతిపక్షాలకు స్థానం

వర్గల్ సమితి అధ్యక్షుని ఉదాత్త చర్య

మెదక్, నవంబర్ 30

వర్గల్ పంచాయతీ సమితి స్థాయీ సంఘాలు ఐదింటిలో మూడు కమిటీలకు మైనారిటీ కులాల ప్రతినిధులు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు శ్రీ ఆర్. సత్యనారాయణగారి అధ్యక్షత జరిగిన యా బ్లాకు సమితి సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 27 వేల రూపాయలు మంజూరు చేశారు.

వివిధ స్థాయీ సంఘాలకు మొత్తం 10 మంది ప్రతిపక్ష సభ్యులను అధ్యక్షులు నామినేట్ చేశారు. ఈ సమితిలో మొత్తం 30 మంది కాంగ్రెస్ వాదులు, 12 మంది ప్రతి పక్షాల వారు సభ్యులుగా ఉన్నారు.

అంబర్ చరఖా ప్రాముఖ్యం

మహబూబ్‌నగర్, నవంబర్ 30

అంబర్ చరఖా కార్యకర్త, అంబర్ మిస్త్రీ శిక్షణాలయ తరగతులకు రెవెన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి నిన్న ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ దారిద్ర్యము, నిరుద్యోగము యీ దేశంలో ఉన్నంత కాలం మన స్వాతంత్ర్యం సమగ్రం కాజాలదనీ, స్త్రీల ఆర్జనశక్తిని పెంపొందించేందుకు అంబర్ చరఖా దివ్యమైన సాధనమనీ శ్రీ రంగారెడ్డిగారన్నారు. శ్రీ పి. హనుమంతరావు సభకు అధ్యక్షతవహించారు.

విద్యాలయ ట్రస్టులలో ఒకరైన శ్రీ సి యస్. రావుకూడా సభలో ప్రసంగించారు. ప్రిన్సిపాల్ బొలంపురి విద్యాలయ నివేదిక చదివారు. కార్యదర్శి ఖయ్యూం వందన సమర్పణతో సభ ముగిసింది.

గుగ్గిలేపల్లిలో గోసంవర్ధనోత్సవం

హైద్రాబాద్, నవంబర్ 30

నాగర్‌కర్నూలు గాంధీ స్మారక నిధి సంఘం యాజమాన్యాన గుగ్గిలేపల్లి గ్రామంలో గత 29 వ తేదీ గోసంవర్ధన దినోత్సవం జరిగినది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కొండి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో గోవుకు విశిష్టమైన స్థానం ఉన్నదనీ, అందువల్ల గోవధ అవాంఛనీయమనీ శ్రీ శ్రీనివాసరావుగారు ప్రసంగించారు. శ్రీయుతులు ఎ, సదానందం, రామనాథంగారలు కూడా ప్రసంగించారు ఈ సందర్భంగా పశు ప్రదర్శన పోటీ జరిగినది.

పశ్చిమ సమితి ఉపాధ్యాయ సంఘం

వరంగల్, నవంబర్ 30

పశ్చిమ సమితి ప్రాథమిక ఉపాధ్యాయ సంఘానికి గత 22 వ తేదీన శ్రీయుతులు వి. రామి రెడ్డి అధ్యక్షులుగను, సి. జంగారెడ్డి ఉపాధ్యక్షులుగను, డి. వెంకటేశ్వర్రావు, ఎస్. రాజేశ్వరరావు గారలు కార్యదర్శులుగని, యల్. రాజన్న కోశాధికారిగను ఎన్నికయ్యారు.

చర్మకార సంఘం

హైద్రాబాద్, నవంబర్ 30

గత బుధవారం ట్యానరి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడి శ్రీ జె.వి. మనోహర్ రావుగారి అధ్యక్షతన సమావేశమైంది. ఈ దిగువ కార్యవర్గమును ఎన్నుకున్నారు:

అధ్యక్షులు శ్రీ మాచర్ల లింగయ్య (మున్సిపల్ కౌన్సిలర్). ఉపాధ్యక్షులు శ్రీ జె.వి. మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ జె.డి. ఎలియ్య, సహాయ కార్యదర్శి శ్రీ జన్ను లింగయ్య, కోశాధికారి శ్రీ జె.యం. రెడ్రిక్, ఆర్గనైజర్ శ్రీ జె.డి. ఎలిషా, ఇంకా అయిదుగురు కార్యనిర్వాహకులు.

ఎర్నాకులం, డిసెంబర్ 1

126 స్థానాలు కల కేరళ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికలలో కేరళ సోషలిస్టు పార్టీ 21 స్థానాలకు పోటీ చేయటానికి నిర్ణయించినది. ఈ పార్టీ కేరళలో మట్టుకే పరిమితమై ఉన్నది. భారత సోషలిస్టు పార్టీ శాఖ కాదు.

కాంగ్రెస్‌లో క్రమశిక్షణ: శ్రీ సంజీవరెడ్డి బాధ్యత

మున ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇప్పుడు కేవలం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రే కాక వచ్చే నెల నుంచి భారత దేశం లో అల్లా పెద్ద రాజకీయ పార్టీ అయిన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆయన రాష్ట్ర పరిపాలనా బాధ్యతల నిర్వహణ. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ నెల కొల్పవలసిన బాధ్యత ఉండేది. కాని ఇక ముందు మొత్తం భారత దేశంలోని కాంగ్రెస్ వాదులలో క్రమ శిక్షణను నెలకొల్ప వలసిన బాధ్యతను ఆయన స్వీకరించ వలసి ఉంటుంది.

అధ్యక్ష పదవిని స్వీకరించిన వెంటనే శ్రీ సంజీవ రెడ్డి గారిని మొట్ట మొదట ఎదుర్కొనే పెద్ద సమస్య కాంగ్రెస్ వాదులలో క్రమశిక్షణను ఎలా నెలకొల్పాలన్నదే. ఈ నాడు దేశంలోని వివిధ ప్రాంతాలలోను కాంగ్రెస్ లో క్రమ శిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించే వారి సంఖ్య తక్కువగా లేదనటం నిర్వివాదాంశం. ఇక ఎక్కడైనా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినదంటే దానికి ముఖ్య కారణం కాంగ్రెస్ వాదుల అక్రమ ప్రవర్తనే అని తెలుస్తుంది. కాంగ్రెస్ వాదులే బహిరంగంగానో, దొంగ చాటుగానో కాంగ్రెస్ వాదులకు విరుద్ధంగా పని చేయటం జరుగుతున్నది. కనుక 1962 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మరింత దృఢతరం కావాలన్నా, ఎన్నికలలో గెలవాలన్నా క్రమ శిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించటానికి అలవాటుపడిన కాంగ్రెస్ వాదులను ఇప్పుడే పార్టీలో నుంచి తొలగించి వేయాలి.

అధ్యక్ష పదవీ స్వీకరణ అనంతరం శ్రీ సంజీవరెడ్డి గారు చేయవలసిన ముఖ్యమైన పని ఇదే. అయితే ఈ పని చేయటంలో ఆయన విజయం సాధించ గలగాలంటే ముందు తమ ప్రదేశంలో ఈ పని చేసి ఇతర ప్రదేశాలకు గుణపాఠం నేర్పాలి.

